# గడపగడపనూ తట్టండి

- సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లండి ● ఇన్‌చార్జులు ముమ్మర ప్రచారం చేయండి ● బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- గంగాధర, బోయినపల్లి బూత్ కమిటీల సమావేశంలో బూత్ కమిటీ ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

గంగాధర, నవంబర్ 13: బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, ప్రతి గడపనూ తట్టి ఓట్లు అభ్యర్థించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరించాలని, అసత్య ప్రచారాలను ఎండగట్టాలని సూచించారు. ఈనెల 17న చొప్పదండిలో సీఎం కేసీఆర్ పర్యటనన విజయవంతం చేయాలని కోరారు. గంగాధర మండలం కురిక్యాల శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన గంగాధర, బోయినిపల్లి మండలాలకు చెందిన బూత్ కమిటీ ఇన్‌చార్జిల సమావేశానికి చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి వినోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గులాబీ అభ్యర్థి విజయం కోసం దిశానిర్దేశం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, వంద ఓట్ల ఇన్‌చార్జులు గ్రామాల్లోనే ఉండాలని, సైనికుల్లా పని చేయాలని సూచించారు. 23 ఏండ్ల కింద తెలంగాణ ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లున్నదో ప్రజలకు వివరించాలని, ఆనాడు రైతు ఆత్మహత్యలు, ఆకలి చావులు, ఎన్‌కౌంటర్లు.. నేడు స్వరాష్ట్రంలో పచ్చగా మారిన తెలంగాణ గురించి చర్చించాలని మార్గదర్శనం చేశారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఇవ్వలేదని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం చేసి రాష్ట్రం ఇచ్చేలా చేశామని గుర్తు చేశారు. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర చివరి సీఎం కిరణకుమార్‌రెడ్డి తెలంగాణ వస్తే అంధకారమవుతుందని, కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకుంటాని ఎద్దేవా చేశారని చెప్పారు. నేటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు 24గంటల కరెంట్ అవసరం లేదని, 3 గంటలే చాలంటున్నాడన్నారు. గతంలో తెలంగాణలో ఏడు వేల మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అయ్యేదని, ప్రస్తుతం 26 వేల మెగావాట్లు ఉత్తత్పి అవుతున్నదన్నారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క ఎస్సారెస్పీ ప్రాజెక్టును మాత్రమే కట్టారని, అదే తెలంగాణ ప్రభుత్వం పదేండ్లలో గోదావరి నదిపై ఐదు ప్రాజెక్టులను కట్టిందన్నారు. మిషన్ కాయతీయ కింద రాష్ట్రంలో 44 వేలు చెరువులు జలకళను సంతరించుకున్నాయన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఆ పార్టీ తుక్కు కింద ఓడిపోవడం ఖాయమని చెప్పారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తున్నారు. అనంతరం చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడారు. ఈ నెల 17న సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా గంగాధర మండలం నుంచి 12 వేల మందిని, బోయినపల్లి మండలం నుంచి 7 వేల మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గంగాధర మండలంలో 64 బూత్‌లు, బోయినపల్లి మండలంలో 40 బూత్‌లు ఉన్నట్లు తెలిపారు. గతంలో ఏమైనా తప్పులు చేసి ఉంటే క్షమించాలని, ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దానని చెప్పారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, ఎంపీపీలు శ్రీరాం మధుకర్, పర్లపెల్లి వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, పార్టీ మండలాధ్యక్షులు మేచినేని నవీన్ రావు, కత్తెరపాక కొండయ్య, సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, వేముల అంజి, రేండ్ల శ్రీనివాస్, రామిడి సురేందర్, ఆకుల శంకరయ్య, రాసూరి మల్లేశం, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, కోలపురం లక్ష్మణ్, దూలం శంకర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బూత్ కమిటీ ఇన్‌చార్జులు

# పేదల సంక్షేమమే ధ్యేయం

- బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడలోని 14వ వార్డు కాలనీ మహిళలతో ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

వేములవాడ, నవంబర్ 13 : పేదల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమని అని వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్పష్టం చేశారు. గడపగడపకూ గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా సోమవారం వేములవాడ పట్టణంలోని 14వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని విజ్ఞప్తి చేశారు. అనంతరం వార్డు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పేదలకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలంటే, అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్‌ఎస్‌కే అధికారం ఇవ్వాలని కోరారు. అంతకుముందు వార్డులోకి వెళ్లిన చల్మెడకు మహిళలు మంగళహారతులు పట్టి, నుదుటన బొట్టు పెట్టి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బీఆర్‌ఎస్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు గోలి మహేశ్, నరాల శేఖర్, మారం కుమార్, రైతు సమన్వయ సమితి పట్టణ అధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, గజానందరావు, తీగల వెంకటేశ్వర్‌రావు, గోపు బాలరాజు, నరాల దేవేందర్, గూడూరి మధు, నామాల లక్ష్మీరాజం, కొండ నర్సయ్య, కొండ కనకయ్య, మైనార్టీ నాయకులు అక్రమ్, అంజాద్ పాషా, ఎస్కే ఫర్వేజ్, ఎండీ రఫీ పాల్గొన్నారు.



బీఎస్పీ మండల ఇన్‌చార్జి సత్యనారాయణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండూరి

# కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఇంటింటికీ వెళ్లి మద్దతు కూడగడుదాం
- అభివృద్ధిని చూసే పార్టీలోకి చేరికలు ● నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- బీఆర్‌ఎస్‌లోకి పెద్దసంఖ్యలో నర్మాల బీజేపీ నాయకులు

గంభీరావుపేట, నవంబర్ 13: యువతకు బంగారు భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు కొనియాడారు. ఆయనకు భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం కలసి పని చేద్దామని, ఇంటింటికీ వెళ్లి మద్దతు కూడగడుదామని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధిని చూసి ప్రతి పక్ష పార్టీల నేతలు పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. గంభీరావుపేట మండలం నర్మాలలో సోమవారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 32 మంది బీజేపీ, 10 మంది కాంగ్రెస్, 8 మంది బీఎస్పీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో నర్మాలలో బీజేపీ పార్టీ ఖాళీ అయింది. ఈ సందర్భంగా కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పని చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను చూసి ప్రతి పక్ష పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లోకి రావడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో నర్మాల ఆదర్శంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడబోయిన రాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, మండల యూత్ అధ్యక్షుడు రత్నాకర్, ఎంపీటీసీ గొర్రె బాలమణి, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణ రావు, ఆర్బీఎస్ చైర్మన్ రాజేందర్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్ రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, పురం రాజేశ్వర్‌రావు, యాదిలాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాను ఎగురవేద్దాం

- కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేద్దాం
- యువతకు ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపు
- బీఆర్‌ఎస్‌లో దాదాపు 100 మంది యువకుల చేరిక



వేములవాడలో బుట్టి రమేశ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, నవంబర్ 13: ఈ ఎన్నికల్లో ఈ ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దామని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని యువతకు వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ప్రముఖ బీఆర్ బిల్డర్స్ అధినేత, కాపు నాయకులు బుట్టి రమేశ్, పట్టణంలోని బీజేపీ యువ నాయకులు బుర్ర పరశురాములు గౌడ్ ఆధ్వర్యంలో జాతర గ్రౌండ్, చెక్కపల్లి బస్టాండ్, తిప్పాపూర్ ప్రాంతాలకు చెందిన దాదాపు 100 మంది యువకులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే అభ్యర్థి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, మంత్రి కేటీఆర్ యూత్ ఐకాన్‌గా నిలువడమే కాకుండా హైదరాబాద్ ఐటీ కారిడార్‌ను యువతకు కేరాఫ్ అడ్రస్ చేశారని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో లక్షా 60వేల మందికి ప్రభుత్వోద్యోగాలను కల్పించిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, గోస్కుల రవి, కౌన్సిలర్లు మారం కుమార్, గోలి మహేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, నాయకులు రామతీర్థపు రాజు, గన్నమనేని రామారావు, గూడూరు మధు, కొండ కనకయ్య, గోపు బాలరాజు, గడ్డం హన్మాండ్లు, కట్కూరి శ్రీనివాస్, రేణికింది అశోక్ తదితరులు పాల్గొన్నారు.